# తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని

# అంతర్జాలము ద్వార


# "తెలుగు భాషా దినోత్సవం, నేపధ్యము- ప్రాముఖ్యము"


# అను అంశంపై అవగాహనా సదస్సు

31/08/2021

**<u>నివేదిక</u>**

**తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాలము ద్వార విద్యార్థులకు అతిథి ఉపన్యాసమును  నిర్వహించారు. ముఖ్యఅతిథి డాక్టర్ బి.వెంకట స్వామి గారు మాట్లాడుతూ తెలుగు భాష మహోన్నతి గురించి తెలుగు యొక్క పుట్టు పూర్వోత్తరాలు, చరిత్ర అశోకుని కాలం నుంచి తెలుగుభాషకు ఉందని తెలుగులో మొట్ట మొదటి పదం "నాగబు" అమరావతి శిలాశాసనంలో దొరికిందని తెలుగు భాషకు చాలా పురాతనమైన సాహిత్యం ఉందని కొనియాడారు. బ్రాహ్మి లిపి నుంచి ద్రవిడ భాష, ద్రవిడ భాష నుంచి తెలుగు ఏర్పడిందని శ్రీకృష్ణదేవరాయలు తెలుగు మాధుర్యానికి ముగ్ధులై  "ఆముక్తమాల్యద" అనే గ్రంథాన్ని రాసి "దేశ భాషలందు తెలుగు లెస్స" అని కొనియాడారని వివరించారు. తెలుగులో పూర్వం గ్రాంథిక భాష ఉండేదని, అనేక మంది త్యాగఫలితంగా మాతృభాషలో విద్యాబోధన జరిగిందని చెప్పారు.  సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్  ఈ.వరప్రసాద్ గారు మాట్లాడుతూ భావ ప్రకటనకు మాతృభాషే ప్రామాణికమని మాతృ భాష లేని భావ ప్రకటన లేదని ఆయన తెలియజేశారు. ఈముఖ్యఅతిథి ప్రసంగానికి విభాగ అధ్యక్షులు ఎస్.శివయ్య నాయక్, డాక్టర్ జె.వి.చలపతిరావు గారు విద్యార్థులు పాల్గొన్నారు.**


REC
Dr B Venkata swamy is presenting
Dr B Venkata swamy
44 others
GPS Map Camera
Vijayawada, Andhra Pradesh, India
Shop No. 1, Sri Ganesh Nilayam, Shaik Raja Hospital Road,
Kothapet, Vinchipeta, Vijayawada, Andhra Pradesh 520001, India
Lat 16.523539°
Long 80.612023°
31/08/21 11:45 AM


GPS Map Camera
CMR College
Google
Vijayawada, Andhra Pradesh, India
Shop No. 1, Opp. Shaik Raja Hospital, Kothapet,
Vinchipeta, Vijayawada, Andhra Pradesh 520001,
India
Lat 16.523537°
Long 80.611995°
31/08/21 12:08 PM

# NEWSPAPER CLIPPINGS

## తెలుగు భాష మాధుర్యాన్ని తెలియజేయాలి

● డాక్టర్ బి.వెంకటస్వామి

**వన్‌టౌన్, ఆగస్టు 31** : తల్లిదండ్రులు తెలుగు బాష మాధుర్యాన్ని ప్రస్తుత తరానికి తెలియజేయాలని పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు బాషా విభాగాదిపతి డాక్టర్ బి.వెంకటస్వామి అన్నారు. మంగళవారం కేబీఎస్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు బాషా దినోత్సవ నేపధ్యం ప్రాముఖ్యత అంశంపై వెబినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్‌లో ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ బి.వెంకటస్వామి మాట్లాడుతూ అశోకుని కాలం నుంచి తెలుగు బాషకు అద్భుతమైన చరిత్ర ఉందన్నారు. తెలుగు బాషకు చాలా పురాతనమైన సాహిత్యం ఉందని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్ వెబినార్‌ను ప్రారంభిస్తూ మాట్లాడారు. బావ ప్రకటనకు మాతృ బాషే ప్రామాణికమన్నారు. ఈ సదస్సులో విభాగాదిపతి ఎస్.శివయ్యనాయక్, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ జే.వి.చలపతిరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలియజేయాలి

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): తల్లిదండ్రులు తెలుగు భాషలోని ఔన్నత్యాన్ని ప్రస్తుత తరానికి తెలియజేయాలని పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు భాషా విభాగాధిపతి డాక్టర్ బి.వెంకటస్వామి అన్నారు. కేబీఎస్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ నేపథ్యం – ప్రాముఖ్యత అంశంపై వెబినార్‌ను మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్‌లో ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటస్వామి మాట్లాడుతూ బ్రాహ్మీ లిపి నుంచి ద్రవిడ భాష, ద్రవిడ భాష నుంచి తెలుగు ఏర్పడిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్ వెబినార్‌ను ప్రారంభించారు. సదస్సులో విభాగాధిపతి ఎస్.శివయ్యనాయక్, సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ జేవీ చలపతిరావు తదితరులు ప్రసంగించారు.

సాక్షి
Wed, 01 September 2021
https://epaper.sakshi.com/c/62829463

ఈనాడు
epaper.eenadu.net

## తెలుగు భాష మాధుర్యాన్ని నేటి తరానికి తెలపాలి

**చిట్టినగర్, న్యూస్‌టుడే :** తెలుగు భాషలోని మాధుర్యాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెదనందిపాడు ఆర్ట్స్, సైన్స్ కళాశాల తెలుగు విభాగాధిపతి బి. వెంకటస్వామి అన్నారు. కొత్తపేట, కేబీఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ నేపథ్యం-ప్రాముఖ్యం అనే అంశంపై వెబినార్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశోకుని కాలం నుంచి తెలుగు భాషకు అద్భుతమైన చరిత్ర ఉందన్నారు. తెలుగులో మొట్ట మొదటి పదం'నాగబు' అమరావతి శిలాశాసనంలో దొరికిందన్నారు. శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాష మాధుర్యానికి ముగ్ధులై ఆముక్తమాల్యద అనే గ్రంథాన్ని రాసి దేశ భాషలందు తెలుగు లెస్స అని కొనియాడారని వివరించారు. కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ ఈ.వరప్రసాద్ మాట్లాడుతూ భావ ప్రకటనకు మాతృ భాషే ప్రామాణికమన్నారు. సదస్సులో అధ్యాపకులు శివయ్యనాయక్, కేవీ.చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

Date : 01/09/2021 EditionName : ANDHRA PRADESH
( AMARAVATI. ) PageNo : 04

## తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలియజేయాలి

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ) : తల్లిదండ్రులు తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రస్తుత తరానికి తెలియజేయాలని పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు భాషా విభాగాధిపతి డాక్టర్ బి.వెంకటస్వామి అన్నారు. కేబీఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో 'తెలుగు భాష దినోత్సవ నేపథ్యం – ప్రాముఖ్యత' అంశంపై వెబినార్‌ను మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్‌లో ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటస్వామి మాట్లాడుతూ తెలుగులో మొట్టమొదటి పదం 'నాగబు' అమరావతి శిలాశాసనంలో దొరికిందన్నారు. బ్రాహ్మీ లిపి నుంచి ద్రవిడ భాష, ద్రవిడ భాష నుంచి తెలుగు ఏర్పడిందన్నారు.
కళాశాల ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్ వెబినార్‌ను ప్రారంభించారు. సదస్సులో విభాగాధిపతి ఎస్.శివయ్యనాయక్, సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ జేవీ చలపతిరావు తదితరులు ప్రసంగించారు.

సాక్షి
SAKSHI TELUGU DAILY
Wed, 01 September 2021
https://epaper.sakshi.com/c/